నవచేతన పబ్లిషింగ్ హౌస్
దశాబ్దకాలం వెదజల్లిన విజ్ఞానం, సాహిత్యం
2015 11th Anniversary
NBH
www.navachethanabooks.in
Navachethana Vignana Samithi
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్), హైదరాబాద్-68. ఫోన్:040-29884453/54

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★

నాడు ఇందిరమ్మ ధైర్యం –
నేడు మోదీ భయం
‘తేడా గమనించండి సార్’

కోళ్లు, మేకలవి ప్రాణాలు కావా?
‘సుప్రీం’ కోర్టు కీలక వ్యాఖ్యలు

05

సంపుటి 09, సంచిక: 41 | గురువారం | 08-01-2026 | కరీంనగర్ | Published from: Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar | పేజీలు: 12+8 | వెల రూ. 5.00

## 17 నుంచి సిఎం కప్ సెకండ్ ఎడిషన్


పోస్టర్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



12

## భూగర్భ జలాలు పెరిగాయ్

యాసంగికి నో వర్రీ



- భారీ వర్షాలతో నేలలో మెరుగుపడిన తేమ స్థాయి
- జూన్ 1 నుంచి ఈ ఏడాది జనవరి 7వ తేదీ వరకు 1178 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం
- సాధారణ వర్షపాతంతో పోలిస్తే 38 శాతం అధికం
- యాసంగి సీజన్‌లో ఇప్పటికే 23.76 లక్షల ఎకరాల్లో పంటల సాగు
- ప్రధాన జలాశయాల్లో 785.28 టిఎంసిల నీటి నిల్వలు నమోదు
- యాసంగి నివేదికను విడుదల చేసిన రాష్ట్ర వ్యవసాయశాఖ



ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన వర్షాల కారణంగా నేలలో తేమ స్థాయి మెరుగుపడిందని, తద్వారా ప్రస్తుత యాసంగి సీజన్‌లో పంటల సాగు మరింత విస్తరించే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ప్రస్తుత సీజన్‌లో ఇప్పటి వరకు రాష్ట్రంలో 23.76 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయని, ఇంకా విత్తనాల సాగు ప్రక్రియ కొనసాగుతోం దని అధికార వర్గాలు వెల్లడించాయి. గత ఏడాది ఇదే సమయానికి 24.84 లక్షల ఎకరాల్లో సాగు జరిగింది. జూన్ 1వ తేదీ నుంచి జనవరి 7వ తేదీ వరకు(బుధవారం) రాష్ట్రంలో సగటు వర్షపాతం 1178.0 మిల్లిమీటర్లుగా నమోదవ్వగా, ఇది సాధారణ వర్షపాతం 852.4 మిల్లి మీటర్లతో పోలిస్తే 38 శాతం తరువాయి 2లో

బిఆర్‌ఎస్‌కు షాక్

## కాంగ్రెస్‌లోకి కార్పొరేటర్లు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు

ప్రజాపక్షం/హైదరాబాద్

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన పలువురు బిఆర్‌ఎస్ కార్పొరేటర్లు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో బిఆరెస్ కార్పోరేటర్లు దనియాల రాధ, తోట ఉమారాణి, రుద్రగాని శ్రీదేవి కాంగ్రెస్‌లో చేరగా ముఖ్యమంత్రి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా ఇటీవల బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో తరువాయి 12లో

## మున్సిపల్ ఎన్నికలకు ఎస్ఇసి సిద్ధం



16న పోలింగ్ స్టేషన్ల వివరాలతో కూడిన ఓటర్ తుది జాబితా ప్రచురణ
కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని వీడియో కాన్ఫరెన్స్

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలోని మున్సిపల్ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. దీనికి సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లకు సిద్ధమైంది. ఈ నెల 16న పోలింగ్ స్టేషన్ల వివరాలతో పాటు ఫోటోతో కూడిన ఓటర్ల తుది జాబితాను ప్రచురించనున్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్లు, జిల్లా అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణికుమిదిని బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తెలంగాణ మున్సిపాలిటీ చట్టం 2019లోని సవరించిన సెక్షన్ 195ఎ ప్రకారం వార్డుల వారీ ఓటర్ల తుది జాబితాను ఈ నెల 12వ తేదీన ప్రచురించాలని, 13వ తేదీన పోలింగ్ స్టేషన్ల వివరాల ముసాయిదా జాబితాను ప్రచురించి, వాటిని టిపోల్‌లో అప్‌లోడ్ చేయాలని కమిషనర్ తరువాయి 2లో

మున్సిపల్ ఎన్నికల ముంగిట అభ్యర్థుల్లో ఆందోళన

## లక్షల్లో ఖర్చు.. నేతల్లో వణుకు

ప్రజాపక్షం/ఖమ్మం

ఎన్నికలంటే ఇప్పుడు నేతల వెన్నులో వణుకు వస్తుంది. ఇటీవల పంచాయతీ ఎన్నికల పోకడ చూసిన తర్వాత భయం మరింత ఎక్కువైంది. గతంలో ఎన్నికలంటే అభ్యర్థుల గుణ గణాలు, పార్టీల సిద్దాంతాలు, ఆచరణ, ప్రజా ఉపయోగ పథకాలు, ఇతరత్రా వాటిని చూసి ఓట్లు వేసేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఇప్పుడు ఎన్నికలంటే కొనుగోళ్లు. నేతలకు అధికారం ముఖ్యమైంది. విలువలు లేని తరువాయి 2లో

## లంచం.. లంచం..

ఎసిబి వలలో అవినీతి అధికారులు

ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్, ఎంపిడిఒను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు

హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఘటనలు



ప్రజాపక్షం/హైదరాబాద్ / కొత్తూరు

రాష్ట్రంలో అవినీతి నిరోధక విభాగం (ఎసిబి) అధికారులు ఎన్ని దాడులు చేసినా కొందరు ప్రభుత్వ ఉద్యోగులకు చీమకుట్టినట్లయినా ఉండటం లేదు. ఎవడైతే నాకేంటి? అంటూ మళ్లీ మళ్లీ లంచాలు గుంజేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. కార్యాలయాలలో తమ పనుల కోసం వచ్చే వారిని చెప్పులు అరిగేలా తిప్పిస్తూ, కొర్రీలు పెడుతూ విసిగివేసారిపోయేలా చేస్తున్నారు. ఇక అప్పుడు నిర్భయంగా లంచాలు డిమాండ్ చేస్తూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడుతున్నారు. తాజాగా ఎసిబి వలలో చిక్కిన అవినీతి చేపల వివరాలు ఎసిబి అధికారులు వెల్లడించిన ప్రకారం ఇలా ఉన్నాయి. ఎండోమెంట్ శాఖపై నజర్ వేసిన ఎసిబి అధికారులు అదునుచూసి లంచాల దందాకు చెక్ పెట్టారు. హైదరాబాద్ ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయంలో పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్ ఆకవరం కిరణ్‌కుమార్‌ను ఎసిబి అధికారులు బుధవారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. బాగ్ అంబర్‌పేట్ పరిధిలోని సర్వే నంబర్ 616కు సంబంధించిన భూమి సర్వే రిపోర్టు జారీ చేయడానికి రూ.1.50 లక్షల లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. బాధితుడి నుంచి తొలివిడతగా రూ.50 వేలు లంచం తీసుకుంటుండగా బొగ్గులకుంటలోని ఎండోమెంట్ కమిషనర్ కార్యాలయం సమీపంలో తరువాయి 2లో

సిఎం సోదరుడు

## కొండల్‌రెడ్డి ఫోన్ ట్యాప్?

నేడు తమ ఎదుట హాజరు కావాలని సిట్ నోటీసు

ప్రజాపక్షం/హైదరాబాద్

ఫోన్ ట్యాపింగ్‌లో ముఖ్యమంత్రి సోదరుడు కొండల్ రెడ్డికి బుధవారం సిట్ నోటీసు జారీ చేసినట్లు తెలిసింది. రేవంత్ రెడ్డితో పాటు కొండల్ రెడ్డి ఫోన్ ట్యాప్ అయినట్లు గుర్తించిన సిట్ గురువారం ఉదయం సిట్ ఎదుట హాజరుకావాలని కొండల్ రెడ్డికి నోటీసులు ఇచ్చినట్లు తెలిసింది. మరో ఇద్దరు బిఆర్‌ఎస్ మాజీ ఎంఎల్‌ఎలకు కూడా సిట్ నోటీసులు ఇచ్చినట్లు సమాచారం. బిఆర్‌ఎస్ మాజీ ఎంఎల్‌ఎలు జైపాల్ యాదవ్, చిరుమూర్తి లింగయ్యలకు సిట్ ఇచ్చినట్లు తెలిసింది. వీరిద్దరిని కూడా గురువారం ఉదయం 11 గంటలకు హాజరు కావాలని సిట్ ఆదేశించినట్లు సమాచారం.

## నరేంద్రమోదీకి నెతన్యాహూ కాల్

భారత ప్రధానికి గాజా శాంతి ప్రణాళికపై సమాచారాన్ని వివరించిన ఇజ్రాయెల్ ప్రధాని



**న్యూఢిల్లీ :** భారతదేశంఇజ్రాయెల్ దేశాల నేతలు పరస్పరం తమ మధ్య మైత్రి భావాన్ని ప్రపంచానికి చాటిచెప్పారు. బుధవారం ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహూ భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఫోన్‌కాల్ చేసి మాట్లాడారు. గాజా శాంతి ప్రణాళికపై తాజా సమాచారాన్ని ఆయన నరేంద్ర మెదీతో పంచుకున్నారు. ఉగ్రవాదంపై పోరాడాలనే తమ ఉమ్మడి సంకల్పాన్ని వారు ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఇద్దరు అగ్రనేతలు హృదయపూర్వకంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారని, ఇరు దేశాల ప్రజల శాంతి, శ్రేయస్సును పరస్పరం ఆకాంక్షించుకున్నారని ప్రధానమంత్రి కార్యాలయం (పిఎంఒ) కార్యాలయం ఇక్కడ విడుదల చేసిన ఒక ప్రకటన తెలియజేసింది.ఈ సందర్భంగా గాజా శాంతి ప్రణాళిక అమలు గురించి ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహూ భారత ప్రధాని తరువాయి 12లో



## మరో 26 మంది జనంలోకి..

ఛత్తీస్‌గఢలోని సుక్మాలో ఆయుధాలు వీడి లొంగిపోయిన మావోయిస్టులు

13 మందిపై మొత్తం రూ. 65 లక్షల రివార్డు

**సుక్మా :** ఛత్తీస్‌గఢ్‌లో ఒకవైపు తుపాకుల మోత, మరోవైపు మావోయిస్టుల లొంగుబాటు పర్వం కొనసాగుతోంది. తాజాగా సుక్మా జిల్లాలో బుధవారం 26 మంది మంది ఆయుధాలు వీడారు. వీరిలో 13 మందిపై మొత్తం రూ. 65 లక్షల రివార్డు ఉందని ఒక సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. ఏడుగురు మహిళలతో సహా ఈ నక్సల్స్ ‘పూనా మార్గెం’ (పునరావాసం నుండి సామాజిక పునరేకీకరణ వరకు) పునరావాస కార్యక్రమం కింద సుక్మాలో సీనియర్ పోలీసు, తరువాయి 12లో


మిషన్ భగీరథ

## సమ్మర్ స్పెషల్ డ్రైవ్

ఫిబ్రవరి 1 నుంచి 20 రోజులపాటు ప్రత్యేకంగా నిర్వహణ
మంత్రి సీతక్క ఆదేశాల మేరకు అధికారుల చర్యలు

06

## సంక్రాంతికి 6431 ప్రత్యేక బస్సులు



50 శాతం అదనపు ఛార్జీలు

ప్రజాపక్షం/హైదరాబాద్

సంక్రాంతి నేపథ్యంలో సొంతూళ్లకు వెళ్లే వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టిజిఎస్‌ఆర్‌టిసి) పూర్తి స్థాయిలో సన్నద్ధమైంది. ఈ పండుగకు 6431 ప్రత్యేక బస్సులను నడపనుంది. ఈ నెల 9, 10, 12, 13 తేదీల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండడతో ఈ రోజుల్లో రద్దీ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచేలా ప్రణాళిక సిద్ధం చేసింది. అదేవిధంగా పండుగ అనంతరం ఈ నెల 18, 19 తేదీల్లో తిరుగు ప్రయాణ రద్దీ తరువాయి 2లో

## కబడ్డీ కేవలం ఆటే కాదు...

దేశ సంస్కృతిలో భాగం

మట్టిలో పుట్టిన ఈ ఆట మన సంస్కృతి, సువాసనను ప్రపంచానికి చాటింది

మంత్రులు వాకిటి శ్రీహరి, సీతక్క

బయ్యారంలో 69వ జాతీయస్థాయి అండర్-17 బాలుర కబడ్డీ పోటీలు ప్రారంభం

ప్రజాపక్షం/మణుగూరు

‘కబడ్డీ అనేది మన దేశంలోనే పుట్టిన సంప్రదాయ క్రీడ’ మన మట్టిలో పుట్టిన ఈ ఆటలు మన సంస్కృతి, సువాసనను ప్రపంచానికి చాటుతాయి. కబడ్డీ చెమటతో, శ్రమతో ఆడే ఆట. గెలుపుఓటములు సహజం.’ ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని క్రీడలు, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. బుధవారం పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల ఆవరణలో 69వ జాతీయస్థాయి అండర్17 బాలుర కబడ్డీ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కంది చారిటబుల్ ట్రస్ట్, మౌర్య టెక్ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ జాతీయస్థాయి తరువాయి 12లో

